'మొంథా తుఫాను కారణంగా ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయాం.. రబీ సీజన్‌లో అయినా దాళ్వాకు సాగునీరు విడుదల చేయండి..' అంటూ రైతులు ఆవేదనతో వేడుకుంటున్నారు. తీరప్రాంత మండలాల్లోని భూముల్లో మినుము సాగుకు అవకాశం లేదని, వచ్చే ఏడాది జూన్ వరకు భూములను ఖాళీగానే ఉంచాలని, సాగునీరు విడుదల చేస్తే వరి సాగు చేసుకుంటామని చెబుతున్నారు. ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులు ఇంతవరకు స్పష్టమైన ప్రకటన విడుదల చేయలేదు.

రబీకి నీరివ్వండి

జిల్లాలోని రైతుల వేడుకోలు

దాళ్వాకు సాగునీటి విడుదలపై ఆందోళన

- 45 వేల హెక్టార్లలో వరిసాగుకు అవకాశం
- **ఐఏబీ సమావేశం నిర్వహించకుండా జాప్యం**
- **ప్రకాశం బ్యారేజీ ఎగువన జలాశయాలు నిండుగా..**
- **మొంథా తుఫానుతో భారీగా నష్టపోయాం..**
- రబీకి నీరు ఇవ్వాలని కోరుతున్న రైతులు
- ప్రజాప్రతినిధులదీ అదే మాట



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : ఏటా నవంబరు మూడోవారంలో సాగునీటి సలహామండలి సమావేశం (ఐఏబీ) జరుగుతుంది. రబీ సీజన్‌కు సాగునీటిని విడుదల చేసే అంశంపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. జిల్లాకు చెందిన మంత్రి, శాసనసభ్యులు, కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులు, రైతు సంఘాల నాయకులు పాల్గొని జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటినిల్వల సామర్థ్యం, రబీ సీజన్‌లో సాగునీరు ఎంతమేర విడుదల చేయాలి, వేసవిలో తీరప్రాంత మండలాల్లోని తాగునీటి అవసరాల కోసం నీటి విడుదల తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఈ ఏడాది ఇంకా ఐఏబీ సమావేశం మిగతా 8లో..

రైతుల రాస్తారోకో



216వ జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు

- **దాళ్వాకు నీరు ఇవ్వాలని నినాదాలు**
- **216వ జాతీయ రహదారిపై నిలిచిపోయిన ట్రాఫిక్**

బంటుమిల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బంటుమిల్లి ప్రధాన కాల్వ పరిధిలో దాళ్వా పంటకు సాగునీరు ఇవ్వాలని 216వ జాతీయ రహదారిపై రైతులు రాస్తారాకో నిర్వహించారు. పెందుర్రు గ్రామం వద్ద శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు మాట్లాడుతూ ఐదేళ్లుగా బంటుమిల్లి ప్రధానకాల్వ, దాని అనుబంధ కాల్వల పరిధిలో దాళ్వా లేకపోవడంతో భూములు చౌడుబారి, దిగుబడి తగ్గిపోయిందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తీరప్రాంతం కావడంతో ఆమ్లత్వం పెరిగిపోతోందని, మొంథా తుఫాను వల్ల పంట పూర్తిగా మిగతా 8లో..

ప్రజాప్రతినిధులు, రైతుల ప్రతిపాదనలు ఇలా..

గత నెల 13న మచిలీపట్నంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ఎంపీ వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన జరిగింది. సముద్రతీర మండలాల రైతులు దాళ్వాపంటకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతున్నారని, సముచిత నిర్ణయం తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఎంపీ సూచించారు. అలాగే, సముద్రతీర ప్రాంతంలోని మండలాలకు సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ గతనెల 22న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ రైతులతో కలిసి కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం ఇచ్చారు. తీరప్రాంత మండలాలకు దాళ్వాపంట సాగుకోసం నీటిని విడుదల చేస్తే రైతులు కొంతమేర ఆర్థికంగా నిలదొక్కుకుంటారని కోరారు. ఇటీవల పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన, గూడూరు మండలాలకు చెందిన రైతులు ఎమ్మెల్యే కాగితను కలిసి ఈ ఏడాది దాళ్వాపంటకు సాగునీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు అందించారు. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత ప్రతిపాదనలను జలవనరులశాఖ అధికారులు, కలెక్టర్ ఎంతమేర పరిగణనలోకి తీసుకుంటారనే అంశంపై రైతులు చర్చించుకుంటున్నారు.



జ్యోతి సురేఖ

ధీరజ్

మన బంగారాలు

- **ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో బెజవాడ క్రీడాకారుల సత్తా**
- **రెండు రోజులు జ్యోతి సురేఖ, ధీరజ్ వరుస విజయాలు.. స్వర్ణ పతకాలు**

విజయవాడ స్పోర్ట్స్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఏషియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్-2025లో నగర క్రీడాకారులు సత్తా చాటారు. గురువారం నాటి మహిళల వ్యక్తిగత విభాగంలో జ్యోతి సురేఖ, శుక్రవారం నాటి పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఈవెంట్ ఫైనల్‌లో ధీరజ్ బొమ్మదేవర ఘనవిజయం సాధించి స్వర్ణ పతకాలు పొందారు. వీరిద్దరినీ శాప్ చైర్మన్ రవి నాయుడు శుక్రవారం అభినందించారు. ఈ విజయాలు రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ప్రేరణ అని, మరిన్ని విజయాలతో దేశానికి కీర్తి తీసుకురావాలన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఇంద్రభవనం

స్టీల్, గ్లాస్ స్ట్రక్చర్‌తో సిద్ధమవుతున్న విజయవాడ ఎయిర్‌పోర్టు

నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 80 శాతం పూర్తి

- మార్చికి అందుబాటులోకి రానున్న అందాల భవనం
- ఏటీసీ టవర్, కాంప్లెక్స్, ఆప్రాన్లతో అత్యాధునికంగా..
- గ్రాండ్ ఎంట్రన్స్, మినీ ఫ్లైఓవర్ పనులు పూర్తి
- టెర్మినల్ స్ట్రక్చర్, స్టీల్ ఫిట్టింగ్ పనులు కూడా..
- శరవేగంగా గ్లాస్ ఫిట్టింగ్, ఇంటీరియర్ వర్క్



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ విమానాశ్రయ నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ గ్లాస్, స్టీల్ స్ట్రక్చర్‌తో అందంగా ముస్తాబవుతోంది. ప్రస్తుతం పనులు తుదిదశలో ఉన్నాయి. 80 శాతం పనులు పూర్తి కాగా, మార్చి నాటికి మిగిలిన మిగతా 8లో..

దళితులపై పోలీసుల దౌర్జన్యం

- ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడు మృతి
- ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్టు చేయాలంటూ మృతుడి బంధువుల ఆందోళన
- బలవంతంగా ఈడ్చేసిన సీఐ చంద్రశేఖర్, సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు
- మృతుడి తండ్రిపైనా ప్రతాపం.. మైలవరంలో ఉద్రిక్త పరిస్థితి

8

నేడే చలో సింగపూర్



ఐదేళ్ల తర్వాత విజయవాడ-సింగపూర్ విమానానికి శ్రీకారం

- **నేటి ఉదయం 7.45కు రాక, 10.30కు తిరుగు ప్రయాణం**
- **ప్రతివారం మంగళ, గురు, శనివారాల్లో అందుబాటులోకి..**

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : సింగపూర్ విమానం కల నెరవేరనుంది. విజయవాడ నుంచి సింగపూర్‌కు రెండో అంతర్జాతీయ విమాన సర్వీసు శనివారం నుంచి ప్రారంభంకానుంది. ఉదయం 7.25 గంటలకు సింగపూర్ నుంచి ఇండిగో విమానం 145 మంది ప్రయాణికులతో ఇక్కడికి రానుంది. తిరిగి 10.30 గంటలకు 120 మంది ప్రయాణికులతో సింగపూర్ వెళ్లనుంది. మొత్తం 180 సీటింగ్ మిగతా 8లో..

బుసబుసలుపై గుసగుసలు

వివాదాస్పదంగా జలవనరుల శాఖలోని కాంట్రాక్టర్ వ్యవహారం

- ఉన్నతాధికారుల అండతోనే చెలరేగిపోయాడంటున్న ఉద్యోగులు
- కాంట్రాక్టర్ కోసం ప్రత్యేకంగా పొరుగు సెక్షన్ నుంచి ఇంజనీర్లు
- సీఎంవోకు, జలవనరుల శాఖ మంత్రి వద్దకు చేరిన వ్యవహారం



(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : జలవనరుల శాఖలోని కృష్ణాడెల్టా సిస్టం (కేడీఎస్)లో ఓ కాంట్రాక్టర్ బుసలుకొట్టడం వెనుక ఉన్నతాధికారుల అండ ఉన్నట్టు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆ కాంట్రాక్టర్ కేడీఎస్ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ చాంబర్‌లో ఏఈ, జేఈలను నోటికొచ్చినట్టుగా దూషించిన విషయం తెలిసిందే. దీనిపై ఇంజనీర్ల అసోసియేషన్ ఆగ్రహంగా ఉంది. మిగతా 8లో..

ఫిట్‌నెస్ టెస్టుల కోసం ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)కు వెళ్తున్న వాహన యజమానులకు ఫీజుల మోత మోగుతోంది. ఏదైనా కారణాల వల్ల లోపాలు ఉండి వాటిని సరిదిద్దాల్సి వస్తే తాత్కాలికంగా తిరస్కరిస్తున్నారు. ఇలా తిరస్కరించిన వాటికి సంబంధించి వాహన యజమానులు చెల్లించిన ఫీజులు కూడా మినహాయించుకుంటున్నారు. లోపాలను సరిదిద్దుకుని రెండోసారి ఫిట్‌నెస్‌కు వెళ్తే.. మళ్లీ ఫీజులు అడుగుతున్నారు. ఇలా ప్రతిసారీ ఫీజులు కట్టడం అనేది వాహన యజమానులకు భారంగా మారుతోంది.

ఫిట్‌నెస్ టెస్ట్.. ఫీజులు కట్

ఉమ్మడి కృష్ణాలోని ఏటీఎస్ కేంద్రాల్లో గందరగోళం

- **వాహనాల ఫిట్‌నెస్ తిరస్కరణకు గురైనా ఫీజులు కట్**
- **లోపాలు సరిచేసుకుని వెళ్లిన రెండోసారీ వసూలు**
- **ప్రభుత్వానికి చెందాల్సిన మొత్తం ఎవరి జేబుల్లోకి..?**
- **వాహన యజమానులపై భారం.. ఆందోళన**



మచిలీపట్నంలోని ఏటీఎస్

గతంలో.. : జిల్లాలోని వాహనాల ఫిట్‌నెస్ కోసం గతంలో మాన్యువల్ విధానం అమల్లో ఉండేది. వాహనాల ఫిట్‌నెస్ సందర్భంలో ఇన్‌స్పెక్టర్లు గుర్తించిన లోపాలను యజమానులు సరిచేసుకునేవారు. వాహన స్థితిగతులను బట్టి రెండు, మూడుసార్లు కూడా వచ్చేవారు. ఎన్నిసార్లు వచ్చినా ఒక్కసారి చెల్లించిన ఫీజు కొనసాగుతూ ఉండేది. అదనంగా దరఖాస్తు చేసిన ప్రతిసారీ అపరాధ రుసుము మాత్రమే చెల్లించేవారు.

ప్రస్తుతం : కొత్తగా ఏటీఎస్ కేంద్రాలు వచ్చాక.. వాహనాల్లో లోపాలను గుర్తిస్తే, వాటిని సరిచేసుకున్నాక మరోసారి రమ్మంటున్నారు. రెండోసారి వెళ్లేటప్పుడు మళ్లీ ఫీజును చెల్లించాలని చెబుతున్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌లో బ్యాలెన్స్‌గా ఉండాల్సిన ఫీజును మినహాయించుకుంటున్నారు. దీంతో వాహన యజమానులు మళ్లీ ఫీజులను చెల్లించాల్సి వస్తోంది. రెండోసారి కూడా లోపాలు కనిపిస్తే మూడోసారీ అదే పరిస్థితి. ఇలా ప్రతిసారీ ఫీజులను కట్టడం వాహన యజమానులకు తలకుమించిన భారంగా మారుతోంది. తమ దగ్గర అన్యాయంగా ఫీజులను వసూలు చేస్తున్నారని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఫీజుల వసూలు ఇలా..

రవాణా వాహనాలైన లారీలు, బస్సులు వేటికైనా ఫిట్‌నెస్ పరీక్షల కోసం రూ.1,320 చెల్లించాలి. ఈ ఫీజులో అనేక కాంపోనెంట్స్ ఉంటాయి. ఫీజుగా రూ.920, వినియోగదారుడి రుసుముగా రూ.200 చెల్లించాలి. మిగిలిన మొత్తం చిన్నచిన్న కాంపోనెంట్స్‌కు పోతుంది. వాహన యజమాని నిర్ణీత సమయంలో కనుక ఫిట్‌నెస్ చేయించుకోకపోతే జరిమానాలను అదనంగా చెల్లించాలి. రోజుకు రూ.10 చొప్పున ఏడాదికి రూ.3,600 అదనంగా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

ఎవరి జేబుల్లోకి..?

వినియోగదారుల నుంచి కట్టించుకున్న ఫీజులు ప్రభుత్వానికి చెందాలి. అయితే, ఈ ఫీజులను ఏటీఎస్ కేంద్రాలు మినహాయించుకుంటున్నాయన్న ఆరోపణలు మిగతా 8లో..



క్యూలో వేచి ఉన్న భక్తులు

ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ సాధారణం

» ఈవో శీనానాయక్ ఆకస్మిక తనిఖీలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనానికి కార్తీకమాసం శుక్రవారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. క్యూలైన్లలో పరిస్థితిని, భక్తుల రాకపోకలను అధికారులు సందర్శించి తగు సూచనలు చేసి రద్దీని క్రమబద్ధీకరించారు. ఈవో శీనానాయక్ ఘాట్ రోడ్ పరిసరాల్లోని భక్తుల ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్లాక్ రిసెప్షన్, బైక్ పార్కింగ్, చీరల అమ్మకపు కేంద్రాలు, పొంగలి షెడ్, సెల్ డిపాజిట్ కౌంటర్లు, పాదరక్షలు భద్రపరిచే కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎజైల్ సెక్యూరిటీ సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. భక్తులతో మాట్లాడారు. ఈ క్రమంలో దివ్యాంగుడైన భక్తుడిని పలుకరించగా.. తాను నర్సీపట్నం నుంచి భార్యతో కలిసి వచ్చానని, ఇంకా దర్శనం కాలేదని తెలిపాడు. దీనిపై స్పందించిన ఈవో వారికి తక్షణ దర్శనం కల్పించి ఉచిత ప్రసాదం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంద్రకీలాద్రిపై అన్నదాన విభాగాన్ని శుక్రవారం ఈవో శీనానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్నదానంలో మెనూ పరిశీలించి, నాణ్యతను స్వయంగా పరీక్షించారు. భక్తులకు అందిస్తున్న భోజన ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. తనిఖీల్లో ఏఈవో వాసు, డిప్యూటీ ఇంజనీర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



అన్నదాన విభాగంలో భక్తులతో మాట్లాడుతున్న ఈవో శీనానాయక్

దుర్గమ్మ సన్నిధిలో సినీదర్శకుడు హరీష్ శంకర్

ఇంద్రకీలాద్రి : కనకదుర్గమ్మను శుక్రవారం ప్రముఖ సినీదర్శకుడు హరీష్ శంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగులు ఆయనకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో విడుదల కానున్నట్టు చెప్పారు. సినిమా విజయవంతం కావాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు.



బుడమేరు రెగ్యులేటర్ నిర్వహణకు రూ.24.30 లక్షలు

అమరావతి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బుడమేరు డివిజన్ వెలగలేరు వద్ద హెడ్‌రెగ్యులేటర్ యాజమాన్య నిర్వహణకోసం రూ.24.30లక్షలు మంజూరు చేస్తూ జలవనరులశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేయాలని కృష్ణాడెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించారు.

దేశ చరిత్రలో జీఎస్టీ ఒక ముఖ్యమైన మార్పు



» మలినేని రాజయ్య

మొగల్రాజపురం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ అనేది పన్నుల రంగంలో దేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన మార్పు అని ఆంధ్రాఛాంబర్ ఆఫ్ కామర్స్ విజయవాడ చాప్టర్ చైర్మన్ మలినేని రాజయ్య చెప్పారు. జీఎస్టీ-2.0 అవగాహన కార్యక్రమాన్ని మొగల్రాజపురం ఆంధ్రాఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత దేశంలో జీఎస్టీ ఒక విప్లవాత్మక అంశమని పారిశ్రామిక రంగంలో ఒక మార్పు అని చెప్పారు. ఇ ఇన్‌వాయిసింగ్, రియల్‌టైమ్ సమ్మతి నుంచి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ హేతుబద్ధీకరణ వంటి వాటిలో పారిశ్రామిక వేత్తలు అవగాహన కలిగిఉండాలని చెప్పారు. కార్యక్రమంలో వివిధ వ్యాపార పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన జానకి రామయ్య : చలసాని



మండవకు నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతుల అభ్యున్నతే లక్ష్యంగా మండవ జానకి రామయ్య విశేష కృషి చేశారని విజయడెయిరి చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. స్థానిక విజయ పశువుల దాణా కర్మాగారంలో కృష్ణామిల్క్ యూనియన్ మాజీ చైర్మన్ మండవ జానకిరామయ్య సంతాప సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ, 27ఏళ్ల పాటు చైర్మన్‌గా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని విజయడెయిరీని అభివృద్ధి బాటలోకి తెచ్చారన్నారు. జానకిరామయ్యను ఆంధ్రా కురియన్‌గా పిలుస్తారని తెలిపారు. అదే స్ఫూర్తితో విజయడెయిరీని ముందుకు నడిపిస్తున్నట్టు తెలిపారు. పాలకవర్గ సభ్యులు దాసరి వెంకట బాలవర్ధనరావు, చలసాని చక్రపాణి, పాలడుగు నాని, పలగాని కొండలరావు, మద్దుకూరి వెంకటలక్ష్మీ, ఫీడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పదవికి వనజాక్షి రాజీనామా!

విస్సన్నపేట : విస్సన్నపేట ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి తన పదవికి రాజీనామా చేయనున్నట్టు శుక్రవారం ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానన్నారు. మండల పరిషత్ ఎన్నికల్లో విస్సన్నపేట ఎంపీపీ పదవిని ఎస్సీ జనరల్‌కు కేటాయించగా అనూహ్యంగా వనజాక్షి సీనియర్స్‌ను పక్కకు నెట్టి ఎంపీపీ పదవిని పొందారు. ఐదేళ్ల పదవీ కాలంలో ఆమె రెండున్నరేళ్లు ఉంటారని, మిగిలిన రెండున్నరేళ్లు మరొకరు ఎంపీపీ అయ్యే ఒప్పందంతో అప్పటి ఎమ్మెల్యే కె.రక్షణనిధి ప్రకటించారు. ఒప్పందం ప్రకారం రెండున్నరేళ్ల తర్వాత వనజాక్షి పదవికి రాజీనామా చేయలేదు. అయితే గత కొంత కాలం నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎట్టకేలకు పార్టీ ఆదేశాలతో ఆమె తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ వైద్యుల సంఘం నూతన కార్యవర్గం

ప్రభుత్వాసుపత్రి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యుల సంఘం(జీడీఏపీ) అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ ఎస్.జ్వలిత, డాక్టర్ పి.అనీల్‌కుమార్ ఎన్నికయ్యారు. సిద్ధార్థ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్నిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ ఉపాధ్యక్షులుగా డాక్టర్లు జి.మహేష్, ఎ.శ్రీనివాసరావు, చిత్ర, కోశాధికారిగా పీవీ దుర్గారాణి, కార్యవర్గసభ్యులుగా డాక్టర్లు నూరుల్లా, శ్రీధర్, సరళ, మహేష్, ఇందిరాప్రియదర్శిని, గిరీష్, బాబీశ్యామ్‌కుమార్, కరుణావతి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా డాక్టర్ ఎం.జగన్మోహనరావు, పరిశీలకులుగా టి.స్వరూప్‌కాంత్ వ్యవహరించారు.

బాలల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వాలు విఫలం

» ఏఐవైఎఫ్ జాతీయ నేత సుక్జిందర్ మహేసరీ

గాంధీనగర్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : బాలల హక్కులను పరిరక్షించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధానకార్యదర్శి సుక్జిందర్ మహేసరి విమర్శించారు. బాలలు ఉండాల్సింది పనిలోకాదు.. బడిలో అన్నారు. సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర బాల సమ్మేళనం స్థానిక దాసరిభవన్‌లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 152 మిలియన్ బాలకార్మికుల్లో భారతదేశంలో 7.3 శాతం ఉందన్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారన్నారు. బాలలకు సరైన విద్య, వైద్యం, పౌష్టికాహారం అందించి, బాల కార్మిక రహిత దేశంగా తయారైనప్పుడే బాలల దినోత్సవానికి సంపూర్ణ అర్థమన్నారు. ప్రముఖ మానసిక వైద్యురాలు మానస అయోధ్య మాట్లాడుతూ, పేదరికంతో బాలకార్మికులుగా మారి పిన్నవయస్సులోనే అనారోగ్యం, చెడు వ్యసనాల బారిన పడి వేలాది మంది పిల్లల భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యుగంధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, ఉపాధ్యక్షుడు లంకా గోవిందరాజులు, దోనేపూడి శంకర్, మహిళా సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుక్జిందర్ మహేసరీ



అనిగండ్లపాడులో ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సతీష్

అనిగండ్లపాడుకు కదిలొచ్చిన అధికారులు

» ఆంధ్రజ్యోతి కథనానికి కలెక్టర్ లక్ష్మీశ స్పందన

» తడిసిన ధాన్యం కొనుగోలుకు ఆర్డీవో హామీ

పెనుగంచిప్రోలు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మా ధాన్యం కొనండి మహాప్రభో శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ లక్ష్మీశ స్పందించారు. ఆర్డీవో బాలకృష్ణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ టి.వి.సతీష్, తహసీల్దార్ శాంతిలక్ష్మి, మండల వ్యవసాయాధికారి రామసుబ్బారెడ్డి శుక్రవారం అనిగండ్లపాడు వెళ్లి రైతులను కల్లాల వద్ద కలుసుకొని వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో బాలకృష్ణ మాట్లాడుతూ, ధాన్యం విక్రయించే విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అనిగండ్లపాడులో తడిసిన ధాన్యాన్ని పెనుగంచిప్రోలు సొసైటీ ద్వారా కొనుగోలు చేసేందుకు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేశించారు. సమస్యను వెలుగులోని తీసుకువచ్చిన 'ఆంధ్రజ్యోతి'కి, కలెక్టర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళా భాగస్వామ్యంతోనే సమ్మిళిత వృద్ధి

» వాసవ్య మహిళా మండలి

కలెక్టరేట్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఏదైనా ప్రదేశంలో పనిచేస్తున్న మహిళలు భద్రతా భావాన్ని కలిగి వుండి వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరిస్తే అక్కడ ఆర్థిక సాధికారత, సమ్మిళిత వృద్ధి జరుగుతుందని వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు బి.కీర్తి అన్నారు. భారతదేశంలో పని ప్రదేశాలలో పోష్ (లైంగిక వేధింపుల నిరోధక చట్టం) మహిళలపై లైంగిక వేధింపులు-నియమాలపై అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఉద్యోగులకు, సిబ్బందికి



సమావేశంలో మాట్లాడుతున్న వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు కీర్తి

శుక్రవారం ఏడీసీ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని మహిళలకు పనిచేసేచోట సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం లక్ష్యం అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు తదితర రంగాల్లో యజమానులు నిర్వహణ, పర్యవేక్షణ, కార్యాలయ నియంత్రణ విధానాల రూపకల్పనకు బాధ్యత వహించాల్సి ఉందన్నారు. స్త్రీ లైంగిక వేధింపులకు గురైతే పోష్ చట్టం రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. ఏడీసీ జనరల్ మేనేజర్ కె.శ్రీహరి మాట్లాడుతూ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ)ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏడీసీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఎల్.ఎస్.వి.భావన్నారాయణ, ఐసీసీ కమిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్ వాణి ఫణి శ్రీ, ఐసీసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఇంద్రభవనం

(7వ పేజీ తరువాయి)

20 శాతం పనులు కూడా పూర్తి చేస్తారు. ఇంటీరియర్ పనులు ఎక్కువగా ఉండటం వల్ల ఈ నాలుగు నెలల సమయం పడుతుంది.

రూ.40 కోట్లతో అనుబంధ పనులు

ఇంటిగ్రేటెడ్ టెర్మినల్‌కు అనుబంధంగా రూ.40 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) టవర్, ఏటీసీ కాంప్లెక్స్‌లు అందుబాటులోకి వచ్చాయి. అంతకంటే ముందే నూతన ఆప్రాన్ సిద్ధమైంది. భారీ విమానాలను పార్కింగ్ చేయటానికి వీలైన ఆప్రాన్ పనులు ఇంతకు ముందే పూర్తయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ పనులు కూడా 95 శాతం మేర పూర్తయ్యాయి. గ్రాండ్ ఎంట్రన్స్ నుంచి నూతన టెర్మినల్‌కు చేరుకోవటానికి శంషాబాద్ తరహాలోనే మినీ ఫ్లైఓవర్ ఎయిర్‌పోర్టుకు అభిముఖంగా అనుసంధానమై ఉంటుంది. ఈ పనులు కూడా 90 శాతం పూర్తయ్యాయి. వాహనాలు నేరుగా టెర్మినల్‌కు చేరుకుని రెండోవైపు నుంచి దిగి వెళ్లిపోతాయి. ప్రధాన టెర్మినల్ భవనం స్ట్రక్చర్ పూర్తికాగా, స్టీల్ అండ్ గ్లాస్ విధానంలో టెర్మినల్‌ను తీర్చిదిద్దాల్సి ఉంటుంది. కొద్దికాలంగా ఈ పనులు వేగంగా జరుగుతున్నాయి.

శరవేగంగా..

దేశీయ టెర్మినల్, ఇంటర్నేషనల్ టెర్మినల్ అవసరాలకు అనుగుణంగా లోపల చాంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆఫీసర్ల కార్యాలయాలు, గెస్ట్‌హౌస్, అరైవల్, డిపార్చర్, కస్టమ్స్, సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్, కమర్షియల్ తదితర బ్లాక్స్‌ను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. టెర్మినల్‌లో సెంట్రలైజ్డ్ ఏసీ, పర్యావరణహితంగా ఉండేలా విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నారు. కన్వేయర్ బెల్ట్ వంటివి ఇంకా ఏర్పాటు చేయాల్సి ఉంది. వెయిటింగ్ ఏరియాలను ఇప్పటికే నిర్దేశించి ఆ దిశగా పనులు చేపడుతున్నారు. టెర్మినల్ వెనుక వైపు నుంచి మూడు ఏరో బ్రిడ్జిలను నిర్మిస్తున్నారు. ఈ పనులు సివిల్ నిర్మాణాల వరకు 90 శాతం పూర్తయ్యాయి. కాంక్రీట్ స్ట్రక్చర్ వరకు గ్లాస్‌ను అమర్చాల్సి ఉంటుంది. దీనికి అనుబంధంగా విమానాలకు అనుసంధానం చేసే కదిలే ఏరో బ్రిడ్జి భాగాలను సిద్ధం చేశారు. ఇవి రన్‌వేపై అటు, ఇటు కదలటానికి వీలుగా ఉంటాయి. విమానం పార్కింగ్ చేశాక ప్రధాన డోర్‌కు అనుసంధానం చేస్తారు. ప్రయాణికులు ఏరో బ్రిడ్జిల మీదుగా నేరుగా విమానంలోకి వెళ్లిపోవచ్చు. టెర్మినల్ లుక్ కనిపించేలా ఇంకా డిజైన్లు చేపట్టలేదు. ఈనెల మూడో వారంలో ఈ పనులు చేపట్టే అవకాశం ఉంది. గార్డెనింగ్ ఏరియాను సిద్ధం చేస్తున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని ఇప్పటికే చేపట్టారు. కార్ పార్కింగ్ ఏరియానూ సిద్ధం చేశారు. ఈ ఏరియా అంతటికీ సోలార్ రూఫ్‌ను ఏర్పాటు చేయటం విశేషం.

రైతుల రాస్తారోకో

(7వ పేజీ తరువాయి)

దెబ్బతిందని, దాళ్వాకు నీరిస్తే ఊపిరి పీల్చుకుంటామని చెప్పారు. రైతుసంఘం జిల్లా నాయకుడు నరసింహారావు మాట్లాడుతూ దాళ్వా నిర్ణయం కలెక్టర్ చేతుల్లో లేదని, కేవలం ప్రభుత్వ నిర్ణయమేన్నారు. అనంతరం బంటుమిల్లి తహసీల్దార్ పూర్ణచంద్రరావు హామీ మేరకు రాస్తారోకో విరమించారు. సోమవారం నాటికి సాగునీటి ప్రకటన రానిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆందోళనకారులు హెచ్చరించారు. రైతుల నిరసనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. బంటుమిల్లి ఎస్ఐ గణేశ్‌కుమార్ ఆధ్వర్యంలో క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, మాజేటి శివశ్రీనివాసరావు, అజయ్‌ఘోష్, వెంట్రపాటి రాంబాబు, శ్యామ్, బండారు నాగచంద్ర, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు పాల్గొన్నారు.

నేడే చలో సింగపూర్

(7వ పేజీ తరువాయి)

సామర్థ్యం కలిగిన విమానాన్ని ఇండిగో విమానయాన సంస్థ నడుపుతోంది. వారంలో మూడు రోజులు అంటే.. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసులు నడుస్తాయి. విజయవాడ నుంచి సింగపూర్‌కు వెళ్లే విమాన సర్వీసును కిందటి వైసీపీ ప్రభుత్వ హయాంలో రద్దు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవాసీయుల కోరిక మేరకు సింగపూర్‌కు విమానం నడిపేందుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ద్వారా ఈ ప్రయత్నాలు చేపట్టారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) విధానం లేకుండానే నేరుగా విజయవాడ నుంచి సింగపూర్‌కు విమాన సర్వీసు నడపటానికి ఇండిగో ముందుకొచ్చింది.

రబీకి నీరివ్వండి

(7వ పేజీ తరువాయి)

నిర్వహించలేదు.ఎప్పుడు నిర్వహిస్తారో స్పష్టత లేదు. ఈ ఏడాది తుఫాను పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటలు నష్టపోవడంతో తీరప్రాంత మండలాల్లో రబీ సీజన్‌లో వరి సాగు చేసేందుకు సాగునీటిని విడుదల చేసే అంశంపై ప్రభుత్వం సముచిత నిర్ణయం తీసుకుంటుందనే ఆశతో రైతులు ఉన్నారు. ఖరీఫ్‌లో నష్టం జరిగిన నేపథ్యంలో రబీలో వరి సాగు చేసి కొంతమేరకైనా ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని తీరప్రాంత మండలాల రైతులు చెబుతున్నారు.

నిర్ణయం ఎప్పుడు?

రబీ సీజన్‌లో వరిసాగు నిమిత్తం తీర ప్రాంత మండలాలకు సాగునీటిని విడుదల చేసే అంశంపై జిల్లా ఉన్నతాధికారులు ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటారని నీటి పారుదల శాఖ అధికారులు సూచనప్రాయంగా చెబుతున్నారు. మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురవడంతో ఈ నెల మొదటివారంలోనూ ప్రకాశం బ్యారేజీ నుంచి 5 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని సముద్రంలోకి వదిలేశారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన ఉన్న సాగునీటి ప్రాజెక్టుల్లో నీటినిల్వలు సరిపడినంతగా ఉన్న నేపథ్యంలో ఈ ఏడాది తీర ప్రాంత మండలాల్లో దాళ్వాపంటకు సాగునీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. సముద్రతీరంలోని కోడూరు, నాగాయలంక, మచిలీపట్నం, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, గూడూరు, పామర్రు మండలాల్లో రబీ సీజన్‌లో మినుము పండే అవకాశం లేకపోవడంతో ఏడు నెలల పాటు భూములను ఖాళీగానే ఉంచాలని రైతులు అంటున్నారు. కాల్వలకు సాగునీటిని విడుదల చేయకున్నా గన్నవరం, కంకిపాడు, ఉయ్యూరు తదితర మండలాల్లో, బోరునీటి ఆధారంగా వరి సాగు చేస్తారు. సాగునీటిని విడుదల చేస్తే వరిసాగు చేస్తామని, ఈ మండలాలతో పాటే తీరప్రాంత మండలాల్లో పండించిన ధాన్యం కొనుగోలుకూ ప్రభుత్వం అనుమతులు ఇచ్చే అవకాశాలు ఉంటాయని రైతులు చెబుతున్నారు.

రబీలో ఆరుతడి పంటలే వేయండి

కృష్ణాడెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ సూచన

అమరావతి : రబీలో కృష్ణాడెల్టా పరిధిలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని రైతులకు సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ సూచించారు. నాగార్జునసాగర్‌లో నీటినిల్వలు తక్కువగా ఉన్నందున వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. మొత్తంగా 228 టీఎంసీల కృష్ణాజలాలకుగాను ప్రస్తుతం 158 టీఎంసీలే ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో నదీ ప్రవాహం తగ్గితే.. వరి పంటకు సాగునీరు అందే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. వరి పంట వేస్తే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

బుసబుసలుపై గుసగుసలు

(7వ పేజీ తరువాయి)

జరిగిన ఘటనను అసోసియేషన్ ప్రతినిధులు సీఎం పేషీకి, జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం.

ఆ అధికారి అండతోనేనా?

ఆ కాంట్రాక్టర్.. జలవనరుల శాఖలో టెండర్లు దక్కించుకుని కాంట్రాక్ట్ పనులు చేయడం వరకు బాగానే ఉన్నా, సదరు శాఖ పనుల్లో జోక్యం చేసుకుని వ్యవహారాలు చక్కబెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ హయాంలో ఈ శాఖలోని అన్ని డివిజన్లలో ఈ కాంట్రాక్టర్ పెత్తనం చెలాయించాడు. ఇప్పటికీ అదే పరిస్థితి నడుస్తోంది. దీనికి ప్రధాన కారణం కొంతమంది ఉన్నతాధికారులు, రిటైర్డ్ అధికారుల అండేనని తెలుస్తోంది. ఉద్యోగ విరమణ చేసి, ప్రస్తుతం ఈ శాఖలో పనిచేస్తున్న ఎస్ఈ.. ఈ కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్నట్టు ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. ఈ కాంట్రాక్టర్ సమర్పించిన రివైజ్డ్ ఎస్టిమేట్స్‌ను ఆమోదించనందుకు ఒక డీఈ, ఏఈని రేంజ్ కాని రేంజ్‌కు బదిలీ చేయించాడు. ఉన్నతాధికారులతో సంబంధాలకు ఇదే నిదర్శనమని ఉద్యోగులు చెబుతున్నారు. ఈ రెండు బదిలీలకు తానే కారణమని, తాను చెప్పినట్టు చేయని ఇంజనీర్లకు ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఇంజనీర్లను బెదిరిస్తున్నాడు.

అంతా 'ప్రత్యేకం'

కృష్ణాజిల్లాలో జలవనరుల శాఖ టెండర్లు పిలిచే పనులను ప్యాకేజీలుగా విభజిస్తారు. వాటికి ఆ విధంగానే టెండర్లు పిలుస్తారు. ఏ సెక్షన్ పరిధిలో పనులు చేపడితే.. వాటిని ఎగ్జిక్యూట్ చేసే అధికారం ఆ కార్యాలయం డీఈ, ఏఈలకు ఉంటుంది. జలవనరుల శాఖ పనులు చేసే కాంట్రాక్టర్లందరిది ఒక ఎత్తయితే, ఈ వివాదాస్పద కాంట్రాక్టర్ మాత్రం అందుకు భిన్నం. ఈ కాంట్రాక్టర్ కోసం ఉన్నతాధికారులు ప్రత్యేకంగా డీఈ, ఏఈలను పొరుగు సెక్షన్ నుంచి తీసుకొచ్చేవారు. లజ్జబండ, పెదలంక మేజర్ డ్రెయిన్లలో పూడిక తీత పనులకు సంబంధించిన ఎగ్జిక్యూషన్‌ను ఆ సెక్షన్ ఇంజనీర్లు చేయకపోవడం గమనార్హం. ఆ ఇంజనీర్లను ఈ బాధ్యతలను తప్పించి కాంట్రాక్టర్‌కు అనుకూలంగా ఉండే ఇంజనీర్లకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. జలవనరుల శాఖలో ఉన్నతాధికారులు ఈ కాంట్రాక్టర్ సేవలో ఏవిధంగా తరించారో చెప్పడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

వివాహిత హత్యకేసులో భర్త అరెస్టు

» రెండు పదునైన ఆయుధాలు, బైక్ స్వాధీనం

వన్‌టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : భార్యను కిరాతకంగా హత్యచేసిన భర్తను శుక్రవారం సూర్యారావుపేట పోలీసులు అరెస్టు చేశారు. కృష్ణాజిల్లా నూజివీడు హజరయ్యపేటకు చెందిన మట్టికొయ్య సరస్వతి సూర్యారావుపేటలోని విన్స్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్నది. దుర్గాఅగ్రహారంలో ఉంటూ భవానీపురంలోని శ్రేయస్ హాస్పటల్‌లో థియేటర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న ఆమె భర్త దీపాల విజయ్ గొడవల కారణంగా వేర్వేరుగా ఉంటున్నారు. విడాకుల కేసు నడుస్తున్నది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సూర్యారావుపేటలో ఆసుపత్రిలో విధులు ముగించుకుని ఇంటికి బయల్దేరిన సరస్వతిని విజయ్ కత్తితో పొడిచి హత్యచేశాడు. పోలీసులు విజయ్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతడి నుంచి రెండు పదునైన ఆయుధాలు, బైక్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది.



రోడ్డుపై బైఠాయించి రోదిస్తున్న మృతుడి బంధువులు

దళితులపై పోలీసుల దౌర్జన్యం!

» ట్రాక్టర్ ఢీకొని మృతిచెందిన యువకుడు

» న్యాయం కోరుతూ పోలీస్ స్టేషన్ ఎదుట మృతుడి కుటుంబీకుల ఆందోళన

» బలవంతంగా వాహనంలోకి ఎక్కించిన పోలీసులు

» ఎస్సై హామీతో ఆందోళన విరమణ



ఆందోళనకారులను లాగేస్తున్న సీఐ చంద్రశేఖర్, ఎస్సైలు

మైలవరం/మైలవరం రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో కొడుకును కోల్పోయిన బాధలో వున్న తల్లిదండ్రులు, బంధువులపై సీఐ దౌర్జన్యానికి దిగడం ఉద్రిక్తతకు దారితీసింది. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని గణపవరం గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. జి.కొండూరు మండలం కోడూరు గ్రామ శివారు కె.కంద్రిక గ్రామానికి చెందిన మిక్కిలి సమీర్ (20), పాపారావు (45) అడిసెక్కలం పెయింటింగ్ పనికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. ఈ క్రమంలో చంద్రాల గ్రామానికి చెందిన ట్రాక్టర్ గణపవరం గ్రామ సమీపంలో బైక్‌ను ఢీ కొట్టడంతో సమీర్ మృతి చెందగా.. తీవ్రంగా గాయపడిన పాపారావును మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉదయం ప్రమాదం జరిగితే సాయంత్రం వరకు ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేయలేందటూ స్టేషన్ ఎదుట రహదారిపై బాధిత తల్లిదండ్రులు, బంధువులు బైఠాయించి పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో సీఐ దాడి చంద్రశేఖర్ ఆందోళనకారులను బలవంతంగా పోలీసు వాహనాల్లోకి ఎక్కించడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. దళితులనే చులకన భావంతో సీఐ తమపై అమానుషంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు, పోలీసుల మధ్య వాగ్వాదం చేటు చేసుకోవడంతో ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు కట్టి అరెస్టు చేస్తామని ఎస్సై సుధాకర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. తమపై అమానుషంగా ప్రవర్తించిన సీఐ చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని మృతుడి బంధువులు డిమాండ్ చేశారు.

రైల్వే డీసీఎంగా కమలాకరబాబు



రైల్వేస్టేషన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విజయవాడ డివిజన్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (డీసీఎం)గా కె.కమలాకర బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు డివిజన్‌లో అత్యున్నత సేవలందిస్తూ ఆయన ఇక్కడ డీసీఎంగా బాధ్యతలు చేపట్టారు. ప్రయాణికుల సౌకర్యాలు, సరుకు రవాణా కార్యకలాపాలు బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. విజయవాడ డివిజన్‌లో వాణిజ్య కలాపాలను, ప్రయాణికుల కేంద్రీకృత సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తానని కమలాకరబాబు తెలిపారు.

ఫీజులు కట్

(7వ పేజీ తరువాయి)

వస్తున్నాయి. వాస్తవానికి ఏటీఎస్ కేంద్రాలు వినియోగదారుల రుసుమునే తీసుకోవాలి. అలాకాకుండా, ప్రభుత్వానికి చెల్లించే ఫీజులను ఎలా వసూలు చేసుకుంటారన్నది అంతుచిక్కట్లేదు. రవాణా శాఖ అధికారులకు తెలిసే ఇది జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. సహజంగా ఫీజులు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. సర్వీసు రుసుములే నిర్వాహక సంస్థలు తీసుకోవాలి. ఏటీఎస్ కేంద్రాలకు ప్రభుత్వ ఫీజులను కూడా మినహాయించేసుకోమని రవాణా శాఖ అధికారులు లైసెన్స్ ఇచ్చేశారా..? అన్నది తేలాలి.

వాహన యజమానులపై భారం

లోపాలను సరిచేసుకుని ఫిట్‌నెస్ పరీక్షలకు వచ్చే ప్రతిసారీ కొత్తగా ఫీజులు చెల్లించాల్సి రావటం వాహన యజమానులకు భారంగా మారుతోంది. తాము మెషీన్లపై వాహనాలను పరీక్షిస్తున్నామని ఏటీఎస్ కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. ఇది వాస్తవమే అయినా.. వారు ఇస్తున్న సర్వీసుకు మాత్రమే నిర్దేశించిన చార్జీ వసూలు చేసుకోవాలి కానీ, ప్రభుత్వానికి చెల్లించే ఫీజులు ఎలా మినహాయించుకుంటారన్నది ప్రశ్నగా ఉంది. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని రెండు ఏటీఎస్ కేంద్రాలకు రోజుకు 200 వరకు వాహనాలు వస్తున్నాయి.

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ గడువు పెంపు

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ శాఖల్లో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీల భర్తీకి సంబంధించిన గడువును ప్రభుత్వం 2026 మార్చి 31 వరకు పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలి

అమరావతి, నవంబరు 14 (ఆంధ్ర జ్యోతి) : అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ప్రీస్కూల్ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' ఇవ్వాలని, లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేసింది. ప్రీస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారన్న కారణం చూపి.. అంగన్వాడీ సెంటర్ల విలీనానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ అన్నారు. అంగన్వాడీల్లో మెనూ పరిమాణాన్ని కూడా పెంచాలని డిమాండ్ చేశారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 600

టీడీపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయటమే లక్ష్యం

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో టీడీపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గూడపాటి తులసిమోహన్ తెలిపారు. శుక్రవారం తులసి మోహన్ మాట్లాడుతూ, మండలంలో 21 గ్రామ పంచాయితీలు ఉన్నాయన్నారు. వాటితో పాటు శివారు గ్రామాలను కలుపుకుని క్షేత్రస్థాయి నుంచి టీడీపీని అభివృద్ధి చేయటమే లక్ష్యమన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు అందరిని సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళతామని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎమ్మెల్యే యార్లగడ్డ విశేష కృషి చేస్తున్నారన్నారు.



చిన్నారి వైద్యానికి రూ. 10 లక్షల ఎల్ఓసీ అందజేత

విజయవాడ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : లీవర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్న చిన్నారి వైద్యానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శుక్రవారం ఎల్ఓసీ అందజేశారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురానికి చెందిన 16 నెలల చిన్నారి కారుణ్య కొంత కాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఆసుపత్రికి వెళ్లగా రూ. 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. చిన్నారి కుటుంబం ద్వారా విషయం తెలుసుకున్న అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్య ఎమ్మెల్యే యార్లగడ్డ వెంట్రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం ఆసుపత్రికి రూ. 10 లక్షల ఎల్ఓసీని గన్నవరంలోని ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, టీడీపీ నేతలు హరిబాబు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కృషి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఏపీ ఆర్టీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ తెలిపారు. ఎన్‌హెచ్ 216ఏ (పెడన -కల్లూరు) మార్గంలో రోడ్డు ప్రమాదాలు నివారించే దిశగా హైవే నిర్వాహకులు హనుమాన్‌జంక్షన్ ప్రాంతంలో గుర్తించిన బ్లాక్ పాయింట్‌లు, రోడ్డు మార్జిన్‌లు వద్ద వైట్ మార్కింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఆ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర రహదారుల్లో కూడా రోడ్డు భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు చోట్ల దెబ్బతిన్న రహదారుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించి అధ్వానంగా మారిన రహదారుల మరమ్మతుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

ఉయ్యూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ముదునూరు పీఏసీఎస్‌లో శుక్రవారం సహకారం వారోత్సవాలను మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండా ప్రవీణ్, టీడీపీ నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార వారోత్సవ పతాకం ఆవిష్కరించి సహకారోద్యమం చరిత్రను ప్రవీణ్ వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, వేమూరు శ్రీనివాసరావు, సర్పంచ్ మొవ్వ వెంకటనాగలక్ష్మి, జ్ఞానశేఖర్, శరత్, అంజిబాబు, సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు, జబర్లపూడి సర్పంచ్ సూరపనేని ప్రసాద్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ ప్రారంభం

పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలును ప్రవీణ్ పార్టీ నాయకులతో కలసి ప్రారంభించారు. ధాన్యం తేమ శాతం పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. సేకరణ కేంద్రకు రైస్‌మిల్లుకు తేమశాతంలో ఏవిధమైన తేడా రాకూడదన్నారు. ధాన్యంలోడు లారీకి సర్పంచ్ వెంకటనాగలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు.

మానవత ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే మానవత లక్ష్యమని మానవత సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మారబోయిన కోటేశ్వర రావు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డులోని మానవత కార్యాలయంలో అనా రోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఇంటర్ విద్యార్థిని పెరికీడు గ్రామానికి చెందిన అబ్బూరి కృపావరంకు వైద్య ఖర్చులు నిమిత్తం రూ. 13,500లు ఆర్థిక సాయం మానవత జంక్షన్ శాఖ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బాణాల నరసింహారావు, కూరెళ్ల సుబ్బా చారి, జేవీవీ సత్యనారాయణ, నారగాని కొండలరావు, మరీదు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వీరవల్లి అధ్యక్షుడిగా అమృతపల్లి సూర్యనారాయణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వీరవల్లి టీడీపీ గ్రామకమిటీ నూతన అధ్యక్షుడిగా అమృతపల్లి సూర్యనారాయణ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధిష్టానం సూచనల మేరకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆశీస్సులతో గ్రామంలో టీడీపీ బలోపేతం చేసేలా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు అమృతపల్లి సూర్యనారాయణ అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు గుండపనేని ఉమావరప్రసాద్, కలపాల శ్రీధర్, లంక సురేంద్రమోహన బెనర్జీ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కలపాల నాని, మండాది రవీంద్ర, తదితరులు అభినందనలు తెలిపారు.

పీఎం గ్రామీణ గృహనిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెనమలూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్(పీఎంఏవై-జీ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రణవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈపథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకొనే వారికి రూ. 1.59 లక్షల సాయాన్ని కేంద్రప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి రూ.1.2లక్షలను నేరుగా పొందవచ్చని, వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొనేందుకు రూ, 12వేలు అందుతుందని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 27వేలను పనిదినాల రూపంలో లబ్ధి చేకూరుతుందని ఎంపీడీవో తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు దగ్గర్లోని సచివాలయాన్ని సంప్రదించాలని కోరారు.

బాలల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

● వాడవాడలా గ్రంథాలయ వారోత్సవాలతో పాటు బాలల దినోత్సవం

హనుమాన్‌జంక్షన్ నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల్లో దాగి ఉన్న సృజనాత్మక తను వెలికి తీసి వారి భవిష్యతను తీర్చిదిద్దేలా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలని టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక బాపులపాడు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ గ్రంథాలయ వారోత్సవాలను శ్రీనివాసరావు ప్రారంభించారు. గ్రంథాలయాధికారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ముందుగా నాయకులు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

● బాల్యదశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తుకు బంగారుబాట వేయవచ్చని స్థానిక ఎస్‌బీఐ బ్రాంచీ మేనేజర్ బి.రామారావు అన్నారు. శుక్రవారం స్థానిక బాపులపాడు, అప్పనవీడు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలో పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

గన్నవరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి సర్పంచ్ పాలడుగు వెంకట రామ వరప్రసాద్(నాని) అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. పుణ్య ఛారిటీస్ కార్యదర్శి జాస్తి విజయభూషణ్ కుమార్ (బుజ్జి) మాట్లాడుతూ, అందరు పఠనా శక్తిని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్రా సీతారామా రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో టి.స్వర్ణలత, గన్నె వెంకట్రావు, గూడపాటి తులసిమోహన్, వడమట శోభారాణి, సుబ్బారావు, లైబ్రేరియన్ నాగరాజు పాల్గొన్నారు.



బాపులపాడు గ్రంథాలయంలో..





గన్నవరంలో గ్రంథాలయ వారోత్సవాల్లో పాలడగు నాని.. పెనమలూరు గ్రంథాలయంలో ఎంపీడీవో ప్రణవి

హనుమాన్‌జంక్షన్‌రూరల్: గ్రంథాలయాల్లోన్ని పుస్తక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా బాలలు భవిష్యత్తులో ఉన్నతశిఖరాలు అధిరోహించవచ్చని అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోగినేని వెంకటేశ్వరరావు సూచించారు. మానికొండ, ఉంగుటూరు గ్రంథాల యాల్లో గ్రంథాలయాధికారి అనిత, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. మానికొండలో బెజవాడ నాగేశ్వరరావు, పీడీ శ్రీనివాస్ తదితరులు, ఉంగుటూరులో డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ● కానుమోలు గ్రంథాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఏపీఆర్టీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్, సర్పంచ్ ఎనికేపల్లి సీతమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ దన్నే దుర్గారావు విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ●వీరవల్లి గ్రంథాలయంలో సర్పంచ్ పిల్లా అనిత, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుండపనేని ఉమా వరప్రసాద్ విద్యార్థులతో కలిసి నివాళులర్పించారు.

పెనమలూరు : పెనమలూరు శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో బండి ప్రణవి, ఎంఈవో కనకమహాలక్ష్మిలు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకుడు కే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మున్సిల్ కమిషనర్ జె. రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి, దండమూడి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు :చిన్నారులు విద్యతో పాటు ఆటల్లోనూ ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని కంకిపాడు మాజీ ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యార్థులకు ఆటల, పాటల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ పందిపాటి ఇందిర, గ్రామ టీడీపీ అధ్యక్షులు షేక్ షకార్ పాల్గొన్నారు.



కంకిపాడులో బాలల దినోత్సవం



వనసమారాధన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న టీడీ జనార్దన్

పేదలకు అండ గ్రామీణ వైద్యులు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): పేదలకు అండగా ఉండేది గ్రామీణ వైద్యులేనని వారులేని గ్రామీణ భారతాన్ని ఊహించలేమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఏపీ పీఎంపీ, ఆర్ఎంపీల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షుడు టీడీ జనార్దన్ అన్నారు. శుక్రవారం కృష్ణాజిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక నూజివీడు రోడ్డులో గ్రామీణ వైద్యుల ఆత్మీయ వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకటరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆ సంఘం కమిటీ చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి, అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య (ఫెంపా)రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ ప్రసాద్, ప్రసంగించారు. కార్యక్రమంలో ఫెంపా వ్యవస్థాపక అధ్యక్షుడు టి.రాజాసిద్ధార్థ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గారపాటి సీతారామాం జనే యచౌదరి, మెడీవ్యాలీ హాస్పిటల్ ఎండీ రమేష్ చక్రవర్తి పంచకర్ల, జిల్లా న్యాయ సలహాదారు ఎం. పాములు, ఆర్ఎంపీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి రాంబాబు, కె.రంగారావు, ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల ప్రతినిధులు, గ్రామీణ వైద్యుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గన్నవరంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారంలో నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాల్సిందని సాంకేతిక కారణాలతో నాలుగో స్థానానికి పరిమితం అయ్యిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, టీడీపీ గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, కొలుసు రవీంద్ర పాల్గొన్నారు.

న్యుమోనియా నివారణపై అవగాహన

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఊపిరితిత్తుల్లో వాపు లేదా ద్రవం పేరుకు పోవడం న్యుమోనియా వ్యాధి లక్షణమని, కఫంతో కూడిన పొడిదగ్గు లాంటి లక్షణాలు కలిగి ఉంటే తక్షణం వైద్యపరీక్షలు చేయించుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ కిరణ్మయి సూచించారు. ఎస్.ఎన్.పాలెంలో ప్రపంచ న్యుమోనియా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం వీరవల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శరత్‌చంద్ర, సీహెచ్ఓ ప్రీతి, ఏఎన్ఎం సంపూర్ణ, పాల్గొన్నారు.



ఎస్.ఎన్.పాలెంలో పీహెచ్‌సీ సిబ్బంది

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి

ప్రసాదంపాడు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నేటి బాలలే రేపటి పౌరులని, బాలలు కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తూ గొప్పస్థాయికి చేరుకోవాలని డైరెక్టర్ పరిమి పవన్ చంద్ అన్నారు. శుక్రవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఉపాధ్యాయులు, విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సోషల్ హెచ్ ఓ డి జాన్ మాట్లాడుతూ, దేశా భవిష్యత్తుకు నేటి బాలలు ప్రముఖపాత్ర పోషిస్తారని శ్లాఘించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రొ వైస్ చైర్మన్ పరిమి నరేంద్రబాబు, పాఠశాల డైరెక్టర్ కడియాల ప్రవీణ్ కుమార్ బాటీయా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



ఆశాజ్యోతి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో బాలలకు పండ్లు,మిఠాయిలు పంపిణీ చేస్తున్న చలసాని ఆంజనేయులు

దివ్యాంగుల పట్ల మానవీయత చూపాలి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అనాథలు, దివ్యాంగుల పట్ల మానవీయత చూపి వారిలో ఆత్మవిశ్వాసం పెంచడానికి ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆ ఆశ్రమంలో ఆయన దత్తత తీసుకున్న ఇరువురు చిన్నారుల యోగ క్షేమాలను నిర్వాహకులను అడిగితెలుసుకున్నారు. ఆశ్రమంలోని చిన్నారులకు పాలు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకులపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత చలసాని రాజా తన జన్మదిన వేడుకను చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆశాజ్యోతి ఆశ్రమం బాలల మధ్య జరుపుకున్నారు. చలసాని పూర్ణబ్రహ్మయ్య దంపతులు, టీడీపీ నాయకులు యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి, చలసాని హనుమాన్ చౌదరి, గుమ్మడి శేషగిరిరావు, భగవాన్, పాలడుగు శ్రీధర్, విజయ డెయిరీ సిబ్బంది, ఆశ్రమం నిర్వాహకులు మాధవీలత, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



పెదఓగిరాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెదఓగిరాల రైతు సేవాకేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. సర్పంచ్ టి. లక్ష్మి, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఏవో నిస్సీగ్రేస్, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, ప్రవీణ్, పోతిరెడ్డి , ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం

పెనమలూరు : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు పరిష్కార వేదికను ఏర్పాటు చేశామని, సమస్యలను వెనువెంటనే పరిష్కరించేట్లు అధికారులందరూ అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శుక్రవారం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

లక్ష్మీ తిరుపతమ్మకు గాజుల అలంకరణ

గన్నవరం, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పాత గన్నవరంలో లక్ష్మీ తిరుపత మ్మ ఆలయంలో కార్తీక మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి గాజుల అలంకరణ ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీలక్ష్మీతిరుపతమ్మకు పొంగళ్ల నివేదన, ఆలయ ప్రాంగణంలోని మానుకు పూజలు జరిపారు. అనంతరం ఎన్.ఆర్.ఐ దంపతులు మల్లంపాటి భార్గవ్, ప్రశాంతి దంపతుల సౌజన్యంతో లక్ష్మీ తిరుపతమ్మకు, సహా దేవత అంకమ్మ వార్లకు వేలాది గాజులతో అలంకరించారు.



శివాలయంలో కోటి దీపారాధన

ఉయ్యూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాస బహుళ తదియ పురస్కరించుకుని శ్రీజగదాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీలలితా సహస్రనామ పారాయణం సభ్యుల ఆధ్వర్యంలో కోటీ దీపారాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి సహస్రనామం పఠనం చేశారు. పలువురు మహిళలు పాల్గొని దీపారాదన చేశారు.



ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం కావడంతో వ్రతం ఆచరించే భక్తులతో ఆలయ మండపంతో పాటు ప్రాంగణం నిండిపోయింది. భక్తులకు ట్రస్టీ కాకాని వెంకటేశ్వరరావు, అరుణ దంపతులు పూజా సామాగ్రి ఉచితంగా అందజేశారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 600

న్యాయవాదులు విధుల బహిష్కరణ

కూచిపూడి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులపై దాడులు, హత్యాయత్నాలను నిరసిస్తూ మొవ్వ యునైటెడ్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. విజయవాడ, తిరుపతిల్లో న్యాయవాదులు పి.గౌతమ్‌రెడ్డి, ఏ.రాజశేఖర్‌లపై హత్యాయత్నాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు ఈ సందర్భంగా న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు కొడాలి మురళీ, పులి శ్రీనివాసరావు, కూరేటి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ చిన్నారావు, తాడిశెట్టి రాంబాబు, కొల్లూరి రామాంజనేయులు, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి : కలెక్టర్

నందివాడ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగాచేయాలని కలెక్టర్ డి.కె.బాలాజీ ఆదేశించారు. నందివాడలోని ఆక్వా చెరువులను క్షేత్రస్థాయిలో శుక్రవారం సందర్శించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆన్‌లైన్‌లో ఒక్కొక్క దరఖాస్తు చేయటానికి ఎంత సమయం పడుతుందన్న అంశాన్ని అధికారులు ఆచరణాత్మకంగా చేసి చూపించారు. సాంకేతిక సమస్యలు ఏమైనా తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నుంచి విద్యుత్ రాయితీలు, ఇతర పథకాలు వంటి ప్రయోజనాలను పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ఎక్కువ మంది సిబ్బందిని వినియోగించి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆక్వా సాగు రైతు సుబ్బరాజుతో మాట్లాడి సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, మత్స్యశాఖ జిల్లా అధికారి అయ్యా నాగరాజు, మండల తహసీల్దార్ గురుమూర్తి, మత్స్య అభివృద్ధి అధికారులు, తుమ్మలపల్లి సర్పంచ్ సింగాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్‌లో రిజిస్ట్రేషన్ల వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

లింగనిర్ధారణ పరీక్షలు నేరం : ఆర్డీవో

గుడివాడ, నవంబరు14(ఆంధ్రజ్యోతి) : వైద్యులు లింగనిర్ధారణ చేయడం నేరమని ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కలిగించేందుకు కళాశాల స్థాయి నుంచే సమావేశాలను నిర్వహించాలన్నారు. డీఎస్పీ ధీరజ్ వినీల్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్‌లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రాధ, మెడికల్ ఆఫీసర్ డి.సురేష్, ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్ జయప్రద తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

పామర్రు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఉయ్యూరు డీఎల్‌డీవో రాజేష్ అన్నారు. స్థానిక గ్రామసచివాలయం-2లో ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలో పనిచేయని కంప్యూటర్, ప్రింటర్ల మిషన్లు గుర్తించి ఉద్యోగులతో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. తక్షణమే కంప్యూటర్,ప్రింటర్‌ను సచివాలయంకు అందించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సలీంను ఆదేశించారు. అదేవిదంగా సచివాలయంలో అవసరమైన తెల్లకాగితాలు ఇతర స్టేషనరి అందించి ఈ కార్యక్రమంలో డీప్యూటీ ఎంపీడీవో జనార్దనరావు, సచివాలయ కార్యదర్శి ఎన్ నరేష్, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ కార్యదర్శి కంఠమనేని పల్లవి, ఎమ్మెస్‌కె రాజేశ్వరి, డీ ఏహసేన్, వీపీఏ శ్రీమమత పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో రాజేష్



మొవ్వ భవిత పాఠశాలలో చిన్నారులతో న్యాయాధికారి స్వర్ణలత ఓల్గామార్క్



పామర్రులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా



గుడివాడలో చిన్నారుల విచిత్ర వేషధారణలు

విజ్ఞాన కేంద్రాలు.. గ్రంథాలయాలు

వారోత్సవాల్లో వక్తలు

పామర్రు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సమస్త విజ్ఞాన కేంద్రాలు గ్రంథాలయాలు అని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శుక్రవారం స్థానిక జిల్లా గ్రంథాలయ శాఖలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ, గ్రంథలయాల్లో లభించే పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, గ్రంథాలయాధికారిణి ఝాన్సీరాణి, టీడీపీ నేతలు వీరంకి మోహనరావు, వెంకటేశ్వరరావు, పరసా సుబ్రమణ్యం, ఏఎంసీ డైరెక్టర్ నూకవరపు వీరాంజనేయులు, చాట్లరమేష్, మంతెనరామంజనేయులు తదితరులు పాల్గొన్నారు. జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో వారోత్సవాలను సర్పంచ్ రాయవరపు శాంతకుమారి ప్రారంభిం చారు. గ్రంధాలయాధికారి వి సురేష్ పాల్గొన్నారు.

నేటితరం విద్యార్థులు నెహ్రూ ఆశయాలతో ముందుకు సాగాలని ఎలకుర్రు కేడీబీ ట్రస్టు కార్యదర్శి కాశీనాధుని నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ ప్రవేట్‌పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎఎస్‌ఎం ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూర్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో హెచ్‌ఎం కె.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నెహ్రూజయంతి నిర్వహించారు.

గుడివాడ: స్థానిక షాగులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కృష్ణమోహన్, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహనరావు, నిమ్మగడ్డ సత్య సాయిలు శుక్రవారం ప్రారంభించారు. తొలుత జవహర్ లాల్‌నెహ్రూ, అయ్యం కి వెంకట రమణల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నగేష్, తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ గ్రంథాలయంలో..

రాజేంద్రనగర్‌లోని శాఖ గ్రంథాలయంలో తొలుత బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.శాంతి, టీడీపీ నాయకులు పొట్లూరి వెంకటేశ్వరరావు, టి.సుబ్బారావు, జి.వినోద్‌కుమార్, రెడ్డి షణ్ముఖ్, ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు

కూచిపూడి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని మొవ్వ శాఖా గ్రంథాలయంలో చిన్నారుల విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్థులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వరరావు, గ్రంథాలయ అధికారిణి కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

భవిత పాఠశాల పరిశీలన

బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా మొవ్వ న్యాయస్థానం న్యాయాధికారి స్వర్ణలత ఓల్గామార్క్ మొవ్వలోని ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికల పాఠశాలను శుక్రవారం సందర్శించారు. భవిత పాఠశాలలో వారికిస్తున్న శిక్షణ గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు సేకరించారు.ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కె.వాణిశ్రీ, పి.సాయిశ్రీలు పాల్గొన్నారు.

పమిడిముక్కల : పమిడిముక్కల గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కబళవాయి ఖాదర్‌బాబు ప్రారంభించారు. గ్రంథాల యంలో ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరించి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారోత్సవాల ప్రచార కరపత్రాలను కమిటీ సభ్యులు బి.ఏబు, ఆర్.శారద, యేసు బాబు విడుదల చేశారు. వారోత్సవాల విశేషాలను గ్రంథాలయ అధికారి సాలర్ షరీఫ్ వివరించారు.

పెదపారుపూడి: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, కార్యదర్శి ఈశ్వరి కుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు, ఉపాధ్యాయులు హుస్సేన్, నాగేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. యలమర్రు గ్రంథాల యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వల్లభనేని వెంకటరావు, రావి పూర్ణచంద్ర, కామేశ్వరరావు, అంబేడ్కర్, సుబ్బారావు, గ్రంథాలయ నిర్వాహకురాలు జె.విజయలక్ష్మి, పాఠకులు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : గుడివాడ రూరల్‌లోని చౌటపల్లి గ్రంథాలయంలో అట్లూరి రమణ ప్రసాద్ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అట్లూరి గోపి, గ్రంథాలయ అధికారి జి.రత్నచంద్ర పాల్గొన్నారు. చిరిచింతలలో ఎంఈవో బాలాజీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

గుడ్లవల్లేరు:గుడ్లవల్లేరు, కౌతవరం శాఖాగ్రంథాలయాల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, గుడ్లవల్లేరు శాఖా గ్రంథాలయాధికారిణి వాణి, ధ్యాన శిక్షకులు కానూరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. లయన్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో వెల్ బేబీ షోనిర్వహించారు.

రైతు నేస్తాలుగా సేవా కేంద్రాలు పనిచేయాలి

ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పమిడిముక్కల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రైతు నేస్తాలుగా రైతు సేవా కేంద్రాలు పనిచేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. గురజాడ రైతుసేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలును శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేసి, రికార్డులు, తేమశాతం యంత్రం పనితీరును పరిశీలించి రైతుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులవద్ద ధాన్యం తేమ శాతం తేడావస్తే కస్టోడియన్ ఆఫీసర్ బాధ్యత తీసుకుని కొనుగోలు కేంద్రంలో వచ్చిన శాతాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో దళారుల ప్ర మేయం లేకుండా పారదర్శకంగా ఉండాలని, గోనె సంచుల కొరత లేకుండా అధికా రులు చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

పట్టణంలో అనారోగ్య బాధితులైన బొల్లా నాగలక్ష్మి రూ. 21,166, వేముల ఉదయ్ కిరణ్‌కు రూ. 85వేలు, చొప్పకట్ల రమేష్‌కు రూ.75,734 మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే రాజా అందజేశారు. నాయకులు వల్లూరిపల్లి గణేష్, అల్లంశెట్టి సురేష్, వీరంకి వెంకటేశ్వరరావు, సుబ్రమణ్యం, సందీప్, రామంజనేయులు పాల్గొన్నారు.

పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

తోట్లవల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సొంత స్థలం కలిగిన వ్యక్తులు 2025-26 సంవత్సరానికి సంబంధించి పక్కా గృహం నిర్మించుకునేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రవికాంత్ శుక్రవారం తెలిపారు. గతంలో హౌసింగ్ లోన్ తీసుకోని వారు మాత్రమే ఇపుడు అర్హులన్నారు. పీఎంఏవై గ్రామీణ్ పథకంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్‌కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్, ఉపాధి హామి జాబ్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, ఇంటి స్థలం డాక్యుమెంట్స్, ఇంటిపన్ను, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఫోన్ నెంబరు, కులం, ఆదాయ ధ్రువీకరణ నకళ్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో తెలిపారు. లేదా హౌసింగ్ కార్యాలయంలో గాని, గ్రామ పంచాయితీ కార్యాలయంలో గాని సంప్రదించాలని తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

తోట్లవల్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరు జడ్పీ హైస్కూల్లో వ్యాస రచన పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన పాముల హిమబిందు, ద్వితీయ స్థానం సాధించిన కల్యాణిలకు శుక్రవారం బహుమతులను ప్రధానోపాధ్యాయుడు ఫణి రాజమోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె నాగమల్లేశ్వరి, ఎస్‌ఎంసీ చైర్మన్ వల్లూరు సుజాత అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్టోబరు 10వ తేదీన తోట్లవ ల్లూరు జడ్పీ హైస్కూల్లో బాల్య వివాహాలు, లింగ వివక్ష, బాలికల అక్రమ రవాణా, విద్యానైపుణ్యాలు, బాలల హక్కులు అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీజేపీ సంబరాలు

గుడివాడ, నవంబరు14 (ఆంధ్రజ్యోతి) : బిహార్ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించడంతో బీజేపీ గుడివాడ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలను నిర్వహించారు. తొలుత స్థానిక వాసవిచౌక్‌లో టపాసులు కాల్చి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు అభివృద్ధి కమిటీ సభ్యులు యర్రపోతు అర్జున్, టూటౌన్ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, జిల్లా నాయకులు సూరే గాంధీ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

పెదపారుపూడి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్వామిత్వ సర్వే ద్వారా తీసుకున్న గ్రామకంఠంలో గల ఆస్తుల కొలతలు ధ్రువీకరించుకోవటానికి గానూ ఏర్పాటు చేస్తున్న గ్రామసభలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని పెదపారుపూడి ఎంపీడీవో విమాదేవి అన్నారు. శుక్రవారం పెదపారుపూడి మండలం జువ్వనపూడిలో జరిగిన స్వామిత్వ ప్రత్యేక గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా గ్రామంలో స్వామిత్వ పథకం కింద గ్రౌండ్ ట్రూథింగ్, వెక్టరైజేషన్, గ్రౌండ్ వాలిడేషన్ పూర్తి చేసుకుని 9(2) నోటీసులు ఇవ్వటం జరిగిందని, జరిగిన సర్వే అనుసరించి నిర్ధారించిన ఆస్తుల కొలతలు మరొక్కసారి సరి చూసుకోవటం జరుగుతుందన్నారు. ఆత్మీయ అతిథిగా హాజరైన పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చిలకా ఆంజనేయులు మాట్లాడుతూ, గ్రామస్థులకు ఉన్న ఆస్తులకు చట్టబద్ధత కల్పించటం, యాజమాన్య నిర్ధారణ చేయటం ఈ పథకం ద్వారా జరిగిన, ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. రీ సర్వే డీటీ సుందరం మాట్లాడుతూ, కొలతల్లో ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలియజేస్తే మరొక్కసారి సర్వే ద్వారా నిర్ధారించటం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, మండలంలో 9(2) నోటీసులు ఇవ్వటం తొలి దశలో పూర్తి చేసుకున్న జువ్వనపూడిలో ఈ రోజు అప్పికట్లలో రేపు ప్రత్యేక గ్రామసభలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, చిన పారుపూడి పంచాయతీ కార్యదర్శి పడమటి దయామణి, అప్పికట్ల పంచాయతీ కార్యదర్శి మోచర్ల నాగమణి, గ్రామ రెవెన్యూ అధికారి తేరేజమ్మ, సర్వే బృంద సభ్యులు రమేష్, రాజు, విజయ్, పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.



వివరాలు తెలుపుతున్న అధికారులు



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ మనోహర్

టిడ్కో స్పెషల్ గ్రీవెన్స్ నేడు

మున్సిపల్ కమిషనర్ మనోహర్

గుడివాడ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) : గుడివాడ పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం టిడ్కో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్, మార్ట్‌గేజ్ కానీ వారు, రిజిస్ట్రేషన్ పూర్తైన ఫ్లాట్ అందుకోనివారు, టిడ్కోకు సంబంధించి ఇతర ఫిర్యాదులపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. ఈ సమావేశంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న మహిళలు

ఉషోదయ సూపర్ మార్కెట్ ప్రారంభం

గుడ్లవల్లేరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గుడ్లవల్లేరులో ఉషోదయా సూపర్ మార్కెట్‌ను శుక్రవారం ప్రారంభించారు. గుడ్లవల్లేరుకు చెందిన కాకాని కోటేశ్వరరావు, దుర్గా దంపతులచే సూపర్‌మార్కెట్ ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం గ్రామంలో మహిళలచే జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ బ్రాంచ్ ఉషోదయ 34వ బ్రాంచ్‌గా నిర్వాహకులు తెలిపారు. నిత్యావసర సరకులు, కూరగాయలు అన్ని నాణ్యతతో, డిస్కౌంట్ ధరలతో విక్రయిస్తామని సంస్థ డైరెక్టర్ ఉరకొండ సందీప్ చౌదరి తెలిపారు.

ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

తోట్లవల్లూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నాణ్యతా ప్రమాణాలు పాటించిన రైతుల నుంచి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందని తహసీల్దార్ ఎం.కుసుమ కుమారి తెలిపారు. గరికపర్రు రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు లతో సమావేశమై ధాన్యం నూర్చిన తరువాత ఆరబెట్టి తేమ శాతం 17 ఉన్నపుడు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరంకి రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు నర్రా వెంకట అప్పారావు, వ్యవసాయాధికారిణి జి శ్రీదేవి, వీఏఏ స్పందన తదితరులు పాల్గొన్నారు.



గరికపర్రు కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కుసుమకుమారి

జానకిరామయ్యకు నివాళి

గుడ్లవల్లేరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కౌతవరం పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జానకిరామయ్య సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్ సుబ్బారావు జానకిరామయ్య సేవలను కొనియాడారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడ్లవల్లేరు పాల ఉత్పత్తి కేంద్ర మేనేజర్ గోపిచంద్, కౌతవరం పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి యుగంధర్, కౌతవరం డీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యేశ్వరచౌదరి, కొల్లి నానాజీ, వెంకన్న పాల్గొన్నారు.

భవిష్యత్ ఇంజనీర్‌లకు టెక్నికల్ అనుభవం

గుడివాడ : మచిలీపట్నం పోర్టులో విలువైన టెక్నికల్ అనుభవం కలుగుతుందని ఏఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు అన్నారు. శుక్రవారం ఇంజనీరింగ్ విద్యార్థులు, అధ్యాపక బృందం పోర్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించారు. పోర్టు టెక్నికల్ టీమ్ విద్యార్థులతో సమావేశమై పోర్టు నిర్మాణం, ఆపరేషన్స్ ఫ్లో, తీర ప్రాంత అభివృద్ధిలో పోర్టుల ప్రాధాన్యంపై సమాచారాన్ని వివరించారు. అధికారులు మచిలీపట్నం పోర్టు నిర్మాణ పురోగతి, దీని సామర్థ్యం, ఉపాధి నిర్మాణ అవకాశాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షకార్యదర్శులు ప్రసాద్, అప్పారావు, పర్వతనేని కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 600

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

ఘంటసాల, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో ఉన్న కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. ఘోటకంలోని ఏఎస్ఎం కమ్యూనిటీ హాలులో ఏపీ కౌలు రైతు సంఘం మూడవ మహాసభ, మండల నూతన కమిటీ ఎన్నిక ఆ సంఘ జిల్లా కార్యవర్గ సభ్యుడు వాకా రామచంద్రరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అన్నదాత సుఖీభవ నగదును వెంటనే మంజూరు చేయాలని రంగారావు డిమాండ్ చేశారు. సీఐటీయూ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహమ్మద్ కరీముల్లా, నేతలు భలే రమేష్, గొరుముచ్చు వెంకటేశ్వరరావు, తాతా వెంకటేశ్వరరావు, ఊస వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బంటుమిల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వైద్యసేవలు అందించడంలో అలసత్వాన్ని సహించేది లేదని వైద్యసిబ్బందిని డీఎంహెచ్‌వో యుగంధర్ హెచ్చరించారు. శుక్రవారం బంటుమిల్లి పీహెచ్‌సీని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, గర్భిణులకు ఆరోగ్య కేంద్రాలలో ప్రసవం జరిగేలా చూడాలని సూచించారు. వైద్యాధికారులు పవన్, సౌందర్య పాల్గొన్నారు.



బంటుమిల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో యుగంధర్

మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ముమ్మరంగా నిర్వహించాలి

మచిలీపట్నం టౌన్: మధుమేహం, క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా నిర్వహించాలని వైద్యసిబ్బందిని డీఎంహెచ్‌వో డాక్టర్ యుగంధర్ ఆదేశించారు. ప్రపంచ మధుమేహ నివారణ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ బస్సు ద్వారా అల్ట్రాసౌండ్ ఎక్స్‌రే, రక్తపరీక్షలు నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌వో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని

కేడీసీసీబీ విశ్రాంత ఉద్యోగి దుర్మరణం

పెడన, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బైపాస్ రోడ్డులో గుర్తుతెలియని వాహనం ఢీకొని కేడీసీసీ బ్యాంకు విశ్రాంత ఉద్యోగి దుర్మరణం చెందాడు. శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. పట్టణంలోని 12వ వార్డు కాపులవీధికి చెందిన మట్టా శ్రీవెంకటసత్యవరప్రసాదరావు (మట్టా బాబూరావు)(80) కేడీసీసీ బ్యాంకులో సూపర్‌వైజర్‌గా పనిచేసి రిటైరయ్యారు. శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో బైపాస్ రోడ్డుపై మార్నింగ్ వాక్ చేస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఆయనను ఢీకొంది. దీంతో ఆయన మృతదేహం ఛిద్రమై శరీరభాగాలు చెల్లా చెదురుగా పడ్డాయి. వాహనం ఆగకుండా వెళ్లిపోయింది. సీఐ కె. నాగేంద్రప్రసాద్, ఎస్సై జి.సత్యనారాయణ ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు నారాయణకుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మట్టా శ్రీవెంకట సత్యవరప్రసాదరావు (ఫైల్)

ఆటో బోల్తా

కోడూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారిపై కృష్ణాపురం గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో బోల్తా పడింది. కోడూరు- అవనిగడ్డ ప్రధాన రహదారిపై నిలిచి ఉన్న కూరగాయల ఆటోను వెనుకగా వస్తున్న మరొక కూరగాయల వ్యాన్ ఢీకొట్టింది. దీంతో ఆటో పక్కన ఉన్న డ్రెయినేజీ వైపునకు బోల్తా కొట్టింది. కూరగాయలన్నీ చెల్లాచెదురయ్యాయి. ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

పేకాట ఆడుతున్న తొమ్మిది మంది అరెస్టు

నాగాయలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): టి.కొత్తపాలెంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.12500 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

• ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

మచిలీపట్నం టౌన్/అవనిగడ్డ/పెడన/కోడూరు/నాగాయలంక/ఘంటసాల/గూడూరు/చల్లపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. మచిలీపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అయ్యంకి వెంకటరమణయ్య, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రవికుమార్ నివాళులర్పించారు. డిప్యూటీ లైబ్రేరియన్ బీరం రమణ పాల్గొన్నారు. అవనిగడ్డలో జాతీయ జెండాను ఎగురవేసి గ్రంథాలయ వారోత్సవాలను దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. నవజీవన్, విజ్ఞాన్ విహార పాఠశాలల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, భారత తత్వవేత్తల వేషధారణలతో గ్రంథాలయానికి వచ్చి గ్రంథ పాఠకులను అలరించారు. నవజీవన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కొండవీటి ఈశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రంథాలయ పాలకురాలు ప్రభ పాల్గొన్నారు. కోడూరు గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభించి, బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిణి వై. పుష్పలత తెలిపారు. నాగాయలంక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను గ్రంథాలయాధికారి డి.రామకృష్ణ ప్రారంభించారు. తొలిరోజు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు నివాళులర్పించారు. ఘంటసాల, కొడాలి, శ్రీకాకుళంలోని గ్రంథాలయాల వద్ద గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య, నెహ్రూ చిత్రపటాలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు బి.వెంకటేశ్వరమ్మ, చలపాటి రాణి, ముప్పనేని రవిప్రసాద్‌లు పూలమాలలువేసి నివాళుర్పించారు. గ్రంథాలయ అధికారులు శరత్ బాబు, మేడంకి సుబ్బారావు పాల్గొన్నారు. గూడూరు గ్రంథాలయంలో వారోత్సవాలను సర్పంచ్ లింగం సులోచనారాణి ప్రారంభించారు. విద్యార్థుల విచిత్ర వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. పీఆర్ ఏఈ జవహర్‌లాల్, లింగం విజయ్‌కుమార్, గ్రంథాలయ నిర్వాహకులు డి.వి.నాగరవి పాల్గొన్నారు. పెడనలో వారోత్సవాలను గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ల మల్లికార్జునప్రసాద్ ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన శిక్షణ ఫౌండేషన్ గ్రంథాలయానికి బహూకరించిన టీవీ, కంప్యూటర్లను ప్రారంభించారు. జవహర్‌లాల్ నెహ్రూ, గ్రంథాలయ ఉద్యమనేత అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి షేక్ కాలేషా, టీడీపీ పట్టణ కార్యదర్శి వహబ్‌ఖాన్, గుజరాల్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు వేముల రమేష్, పురప్రముఖుడు కొసనం లోకనాథం, విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. చల్లపల్లిలోని గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయజెండా ఎగురవేసి ప్రసంగించారు. గ్రంథాలయాధికారి కె.గణేష్ కుమార్, ఉపాధ్యాయ ప్రముఖులు జీవీ తాతారావు, వాసుదేవరావు పాల్గొన్నారు.





మచిలీపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గొర్రెపాటి గోపీచంద్, అవనిగడ్డ గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వచ్చిన చిన్నారులతో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు

ఘనంగా బాలల దినోత్సవం

మచిలీపట్నం టౌన్/ పెడన రూరల్/పెడన/ఘంటసాల, నవంబరు14 (ఆంధ్రజ్యోతి) : పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం సన్‌స్టార్ స్కూలులో బాలల దినోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు బాల్యం నుంచి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విచిత్ర వేషధారణ పోటీల విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య బహుమతులు అందచేశారు. పి. శ్రీరామ్, బి. అయ్యప్పస్వామి, ఎం.ఎల్. ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ తండ్రి కృష్ణయ్యశెట్టి పాల్గొన్నారు. కలెక్టర్ కుమార్తె ముగీలు ఫ్యాన్సీ డ్రస్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పెడన మండల మండల పరిషత్ కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి ఎంపీపీ రాజులపాటి వాణి నివాళులర్పించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన తొమ్మిది మంది విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఎండీవో అరుణకుమారి పాల్గొన్నారు. ఘంటసాల యూవీఆర్ గొర్రెపాటి స్కూల్‌లో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, గొర్రెపాటి విద్యాట్రస్ట్ ప్రతినిధి కొండపల్లి రామకృష్ణ నివాళులర్పించారు. పెడన విశ్వభారతి హైస్కూల్‌లో ప్రిన్సిపాల్ అనుముకొండ గౌరీప్రసాద్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.



బందరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి కేవీ రామకృష్ణయ్య





అవనిగడ్డ, మోపిదేవిలో టపాసులు పేల్చుతున్న కూటమి నేతలు

బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే విజయంపై సంబరాలు

అవనిగడ్డ/మోపిదేవి/చల్లపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయాన్ని సాధించిన సందర్భంగా శుక్రవారం అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లిలో కూటమి నేతలు టపాసులు పేల్చి సంబరాలు చేశారు. అవనిగడ్డలో కూటమి నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, తుంగల వెంకటగిరి బీజేపీ నేతలు జి.వి.నగరాయులు, భోగాది చంద్రశేఖర్, పరుచూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, అన్నపరెడ్డి వెంకటస్వామి, ఘంటసాల కన్నయ్య, కమ్మిలి సుబ్రహ్మణ్యం, పరిమిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు. మోపిదేవిలో టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు చిరువోలు బుచ్చిరాజుల ఆధ్వర్యంలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచారు. దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు. కూటమి నేతలు నడకుదుటి జనార్దనరావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, సనకా ప్రశాంత్, మేడికొండ విజయ్, వేముల శ్రీహరి, తుమ్మల చౌదరిబాబు పాల్గొన్నారు. చల్లపల్లిలో బీజేపీ నేత వేములపల్లి శ్రీహరి(చిట్టి), సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, కూటమి నేతలు మోర్ల శివ, అడపా రవి, గోళ్ల ప్రసాద్, రావి రాజేశ్వరరావు, ఎం. రంజిత్‌కుమార్, రాయవరపు నాంచారయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్రులో తాగునీటి సమస్య పరిష్కరించాలి

బంటుమిల్లి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఎం నాయకులు శుక్రవారం పెందుర్రు సచివాలయం వద్ద నిరసన తెలిపారు. 5వేల జనాభా ఉన్న పెందుర్రు గ్రామంలో తాగునీరు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, పశువులు అల్లాడిపోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వైనరసింహారావు అన్నారు. ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా రూ.45 లక్షలు ఖర్చుపెట్టి వాటర్‌ఫిల్టర్, ఇతర మరమ్మతులు చేసినప్పటికీ తాగు నీరులేక గ్రామస్థులు కొనుగోలు చేసిన నీటిని తాగుతున్నారని ఆయన అన్నారు. మాజేటి శివశ్రీనివాసరావు, లంకదాసుల అజయ్‌ఘోష్, గౌరిశెట్టి నాగేశ్వరరావు, చిటికినేని బలరాముడు, పత్తి వెంకటసుబ్బారావు, నారాయణ, శేషు, రాముడు పాల్గొన్నారు.

వైభవంగా ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధన

అవనిగడ్డ రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పులిగడ్డ ఇరిగేషన్ శాఖ కార్యాలయ ప్రాంగణంలో మోపిదేవికి చెందిన ఆర్యవైశ్యులు వనసమారాధన కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురితో పాటు అర్చకుల ఆధ్వర్యంలో ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు.

కమ్యూనిస్టు పోరాటాలతోనే లక్షల ఎకరాల భూపంపిణీ

చల్లపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారానే లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కామ్రేడ్ పైడిపాముల ఆదిశేషు 15వ వర్ధంతి కార్యక్రమం పాగోలులో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేవీవీ ప్రసాద్ పాల్గొన్నారు. పైడిపాముల ఆదిశేషు, చండ్ర రాజేశ్వరరావుతో కలిసి భూపోరాటాలలో పాల్గొన్నార ని గుర్తుచేశారు. కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు, కామ్రేడ్ పైడిపాముల ఆదిశేషు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 30 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పైడిపాముల గురుప్రసాద్, అడ్డాడ ప్రసాద్‌బాబు, హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ, చిన్నం కోటేశ్వరరావు, ఆర్.పిచ్చియ్య, సీపీఐ నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కేవీవీ ప్రసాద్

నాగేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల

పాలకవర్గాల ప్రమాణస్వీకారం

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కొజ్జిల్లిపేటలో నాగేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా లంకిశెట్టి నీరజ ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ పాల్గొని నీరజను అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, బీజేపీ నాయకుడు సోడిశెట్టి బాలాజీ, కొనకళ్ల బుల్లయ్య, మాజీ కౌన్సిలర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, కార్పొరేటర్లు సమతాకీర్తి, దేవరపల్లి అనిత, దింటకుర్తి సుధాకర్, అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు దిలీప్‌కుమార్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, టీడీపీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, గడ్డం రాజు, ఈవో మాధవీలత పాల్గొన్నారు.



నాగేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, సభ్యులను అభినందిస్తున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

వేణుగోపాలస్వామి ఆలయ పాలకవర్గ చైర్మన్‌గా ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి

చల్లరస్తా సెంటర్‌లోని వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, సభ్యులుగా మజ్జి పాండురంగారావు, లుక్కా నాంచారయ్య, కొమ్ము మధు, తమ్మన హేమకుసుమ, కొవిడి సీతారామయ్య, జూహూడి శాంతకుమారి, కేసన వీరవెంకట కోటేశ్వరమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ, టీడీపీ రాష్ట్ర నాయకుడు కొనకళ్ల బుల్లయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, పంతం గజేంద్ర, రాధారంగా మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు ధర్మారావు, ఈవో తిక్కిశెట్టి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

జోడుగుళ్లు అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా దేవనూరి వీరబాబు

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈడేపల్లిలోని విశ్వేశ్వర స్వామి, వేంకటాచల స్వామి దేవస్థానం ఆలయాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా దేవనూరి వీరబాబు ప్రమాణస్వీకారం చేశారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు. కమిటీ సభ్యులుగా తోట పవన్‌నాగవెంకట దుర్గాప్రసాద్, అద్దేపల్లి విశ్వేశ్వరశాస్త్రి, చింతా శ్రీనివాస్, సూరగాని నాగమణి, జన్ను వెంకటేశ్వరరావు, దింటకుర్తి వరప్రసాద్, కొండపర్తి రామాచార్యులు పాల్గొన్నారు.

సుల్తానగరం అల్లర్ల కేసులో

మరొకరి అరెస్టు

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బందరు మండలం సుల్తానగరంలో అక్టోబరు 2న జరిగిన అల్లర్లలో ఒకరిని అరెస్టు చేయగా, మరొకరిని శుక్రవారం అరెస్టు చేశారు. రూరల్ ఎస్ఐ నాగరాజు అందించిన వివరాలిలా ఉన్నాయి. పాత కక్షల దృష్ట్యా మురాల దేవి ఇంటిపై మట్టా నాగవెంకటదాసు అలియాస్ మురికి దాసు, కాసగాని శివకుమార్ మద్యం తాగి కారుపై వచ్చి దాడికి దిగారు. దాడిలో మురాల ప్రసాద్, మురాల నాగవెంకటదాసు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేర్పించారు. గతంలో మట్టా వెంకటనాగదాసును అరెస్టు చేశారు. శివకుమార్‌ను అరెస్టు చేయలేదంటూ మురాల ప్రసాద్ శుక్రవారం సుల్తానగరంలో ధర్నా చేశారు. దీంతో మరో నిందితుడు కాసగాని శివకుమార్ శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా రిమాండ్‌కు పంపారు. కాగా కౌంటర్ కేసులో మురాల దాసు, మురాల ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

పీఏసీఎస్‌లలో

సహకార వారోత్సవాలు

అవనిగడ్డ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పీఏసీఎస్‌లలో శుక్రవారం సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అవనిగడ్డలో సంఘ చైర్మన్ మాదివాడ రత్నారావు, డైరెక్టర్లు భోగాది చంద్రశేఖర్, కమ్మిలి మారిబాబు సహకార జెండాను ఎగురవేసి వారోత్సవాలను ప్రారంభించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బచ్చు రఘునాథప్రసాద్, మాచవరపు ఆదినారాయణ, సీఈవో అమ్మారావు పాల్గొన్నారు. **చల్లపల్లి:** వక్కలగడ్డ సొసైటీలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్, సీఈవో వెంకటేష్ పాల్గొన్నారు.

మైనారిటీల అభ్యున్నతే ధ్యేయం

• మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీంబేగ్

మచిలీపట్నం టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మైనారిటీల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇచ్చిన మాట ప్రకారం ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాల బకాయిలు రూ. 90 కోట్లు విడుదల చేసిందని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ హసీంబేగ్ తెలిపారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజన్‌లకు రూ. 5వేలు వేతనం నెలకు పెంచామన్నారు. మైనారిటీ సెల్ నాయకుడు సయ్యద్ ఖాజా, ఇలియాస్ పాషా పాల్గొన్నారు.



ఏపీ ఎన్జీవోస్ దివి యూనిట్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న నాయకులు

ఏపీ ఎన్జీవోస్ దివి యూనిట్ కార్యవర్గం

అవనిగడ్డ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవోస్ దివి యూనిట్ ఎన్నికను శుక్రవారం అవనిగడ్డ ఏపీ ఎన్జీవో హోమ్‌లో ఏపీ ఎన్నికల అధికారి కె.రమేష్, సహాయ ఎన్నికల అధికారి సుధాకర్, పరిశీలకుడు పరీద్ బాషాల పర్యవేక్షణలో నిర్వహించగా సభ్యులు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దివి యూనిట్ అధ్యక్షుడిగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ నుంచి బి.రాజేంద్రకుమార్, సహాయ కార్యదర్శిగా బీసీ వెల్ఫేర్ అధికారి ఎస్.సురేష్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా ఏటీ మస్తానరావు, మోటుపల్లి మోహన్, దాసరి అనిల్ బాబు, జాయింట్ సెక్రటరీలుగా ఆర్.బాల, టి.నాగమణి, వి.ఇంద్రాణి, డి.పద్మ, కోశాధికారిగా ఎస్.వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికకాగా, పాలకవర్గానికి జిల్లా అధ్యక్షుడు ఎ.శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ అధికారుల

విజిలెన్స్ తనిఖీలు

కోడూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ అధికారులు శుక్రవారం విజిలెన్స్ తనిఖీలు చేశారు. అనుమతికి మించి అదనపు లోడ్ వాడుతున్న 315 సర్వీసులను గుర్తించి రూ.8.36 లక్షల అపరాధ రుసుము విధించినట్లు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ వాసు, ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్ తెలిపారు. కోడూరు విద్యుత్ అధికారి గోపి, 29 బృందాలు పాల్గొన్నాయి.

పెదసింగు లక్ష్మణరావుకు నివాళి

నాగాయలంక, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అగ్నికుల క్షత్రియుల సర్వతోముఖాభివృద్ధికి తుది శ్వాస వరకు కృషి చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత పెదసింగు లక్ష్మణరావు సేవలను నేటి తరం యువత మరువరాదని అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి లకనం నాగాంజనేయులు అన్నారు. శుక్రవారం మత్స్యభవనం వద్ద నిర్వహించిన లక్ష్మణరావు 103వ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. కర్రి కృష్ణమూర్తి, నాయుడు రామయ్య, లంకే కుమారస్వామి పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలు

అన్ని పంచాయతీల్లో ఉంచాలి

పెడన రూరల్, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తుఫాను కారణంగా జరిగిన పంట నష్టం వివరాలను అన్ని పంచాయతీల్లో ఉంచాలని అధికారులను ఎంపీపీ రాజులపాటి వాణి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఏవో జెన్నీ పంట నష్టం అంచనాలను వివరించారు. మినుములు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పశువుల కోసం ప్రత్యేక సెమన్ అందుబాటులో ఉందని పశుసంవర్ధక శాఖ జేడీ నరసింహులు తెలిపారు. ఉపాధి పథకం ద్వారా 2026-27లో 2.90 లక్షల పనిదినాలుగా, 1650 పనులను చేపట్టేందుకు రూ.5 కోట్లతో అంచనాలు రూపొందించామని ఏపీవో వజీర్ తెలిపారు. పీఆర్ ఏఈ ధర్మయ్య, జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, వైస్ ఎంపీపీలు యాదంరెడ్డి వరప్రసాద్, పరసా వాకాలమ్మ, ఎంపీటీసీలు అంకెం గిరిబాబు, బొల్లా ఉదయ్ నాగకుమార్, దావు నాగ గంగ, విజయలక్ష్మి, దావు భైరవలింగం, గుడిశేవ శ్రీనివాసరావు, ఎండీవో అరుణ కుమారి పాల్గొన్నారు.